

# అబ్బాయి

విశాఖపట్నం టర్నల్ చౌల్ట్రీలో ఒక విశాలమైన గది. ముఖద్వారాని కెదురుగా పెద్ద కిటికీ. కిటికీ దిగువ గదిలో దోమ తెరతోవున్న కేంపుకాటు. మధ్య టేబిలూ రెండు కుర్చీలు. ఒకమూల టిఫిన్ కేరియర్ థర్మోఫ్లాస్కూ. ఇంకోమూల దంతపుపిడి చేతిబెత్తమూ, గొడుగూ వుంటాయి. కేంపుకాటు క్రింద పోర్టుమెంటో తెరవబడి గుడ్డలు జిమ్ముతూ వుంటుంది. అక్కడక్కడ గోడలకు తగిలింపబడ్డ కొయ్యలకు, హేటూ, కోట్లూ, షర్టులూ, ధోవతులూ తగిలింపబడి వుంటాయి.

జగన్నాథం, 30 సంవత్సరముల ప్రాయమువాడు. చామనఛాయ శరీరం. వయస్సుకు తగ్గ బందోబస్తు గుండ్రని పెద్ద కళ్ళు. ఫ్రెంచికట్ మీసం. సిల్కు షర్టుతొడిగి సిల్కుపంచకట్టుకొని వుంటాడు. కాళ్ళకు జపానుపంపుషూ వుంది. జగన్నాథం పోర్టుమెంటో తీసి టేబిలుమీద పెట్టి బట్టలూ, వస్తువులూ సర్దుతూ వుంటాడు. ఇంతలో చౌల్ట్రీ బంట్రోతు అప్పడు లోపలికొస్తాడు. అతని చేతిలో విజిటింగు కార్డు ఉంది.

అప్పడు

బాబూ, ఎవరో ఆడావిడ తమకోసం వచ్చి వరండా మీద నించున్నారు. (విజిటింగుకార్డు అందిస్తాడు).

జగన్నాథం

(కార్డు అందుకొని చూచి) సరే, ఇప్పుడు సమయం కాదని చెప్పు.

అప్పడు

చిత్తం. (వెళ్ళిపోతాడు)

జగన్నాథం

కొంత సేపటివరకూ విజిటింగుకార్డు వింతగాచూచి,

శ్రీ మల్లాది వేంకటకృష్ణశర్మ

త్రా వాలా ... కెంపుకోటు ... స...
ఆముక్కలు అవతల విరజల్లి, కేసుతీసి, సిగిరెట్టు ముట్టించి కిటికీలోంచి అవతలకు చూస్తూ నించుంటాడు. ఇంతలో అప్పడు మళ్ళా వచ్చి,

అప్పడు

అవసరమైన సంగతి మాటాడాలట ఎలాగైనా మిమ్మల్ని చూడక తప్పదంటున్నారు. ఆవిడ......

(అంటూ ఉండగా సుధవస్తుంది). 24 సంవత్సరాలుంటాయి. తీర్చి దిద్దినకనులు, దంతపువన్నె, దంతపు కాంతీగల శరీరం. మనోహరమైన మొహం. అట్టే ఆభరణాలు లేకపోయినా మెడలో మిలమిలలాడుతూన్న సన్నని బంగారు గొలుసూ, చేతిగాజులూ ఆమె అందాన్ని రెండింతలు చేస్తున్నాయి. ఆమె కట్టుకున్న సిల్కుచీర కాస్త మలినమై వుంది. కాళ్ళకు బర్మా చెప్పులూ—చేతిలో దంతపుపిడి బర్మా గొడుగూ వున్నాయి. చూపునిండిన కనులతో ఆమె మెల్లిగా గదిద్వారందాటి లోగుమ్మం దగ్గిర నిలిచిపోయింది.

సుధ

మీరు సమయంకాదన్నాక వెళ్ళిపోవలసినదాన్నే కాని అత్యవసరమైన పనికలిగి వచ్చాను. క్షమించండి.

జగన్నాథం

(మళ్ళా కెంపుకోటు తప్పుకొని ముందుకొచ్చి ఆమెకు కుర్చీ చూపిస్తూ) ఇలాగ దయచెయ్యండి.

(అప్పడు వెళ్ళిపోతాడు)

జగన్నాథం

తమరు స్వయంగా ఇలాగ దయచేసి నన్ను గౌరవించడానికి ఏదో పెద్ద కారణం ఉండాలి.

సుధ

మీవల్ల నాకొక ఉపకారం......

సుధ

నేనిలాగ హఠాత్తుగా రావడం మీకు ఆశ్చర్యంగా లేదా ?

జగన్నాథం

మీరు చేస్తూన్న ప్రతీ పనీ విమర్శించి ఆశ్చర్యపడుతూ వుండడానికి నాకు తీరుబడిలేదు.

సుధ

అంత దీనిగా మాటాడ్డమెందుకు లెండి.

జగన్నాథం

అదికాదు నేనన్నది......మీకు ఏ ఉపకారమైనా చెయ్యడానికి నాకు అభ్యంతరంలేదు కాని నాకు రైలువేళ మించి పోతూంది. (మళ్ళా అన్నీ పోర్టుమెంటోలో సర్దుతూ వుంటాడు)

సుధ

మీరు ఊరికి వెళుతున్నారా ?

జగన్నాథం

ఊఁ......కలకత్తా వెళుతున్నాను.

సుధ

అక్కడ ఎంత కాలం వుంటారో ?

జగన్నాథం

రమారమీ సంవత్సరం (రిష్టువాచీ చూచుకొని) అరగంటలో ట్రైన్ వచ్చేస్తుంది. మీరు వచ్చిన విషయం తొందరగా చెబితే సంతోషిస్తాను.

(తృటినిశ్శబ్దం)

సుధ

(తత్తరపాటుతో తాపీగా) అ......అబ్బాయిని నాదగ్గర ఉంచుకుందుకు అడగవచ్చాను.

జగన్నాథం

ఈప్రశ్నకు చాలా రోజులక్రిందటే జవాబిచ్చాను

సుధ

ఔను. మీ డాక్టర్లు అందుకు వీలులేదని నీకు వ్రాశారు కాని నేను స్వయంగా మిమ్మల్ని ప్రార్థిస్తే......

జగన్నాథం

లేదు సుధా! లాభంలేదు, నా మాటకు తిరుగు లేదు.

సుధ

మీరు ఇంత నిర్దయ......

జగన్నాథం

(అర్థోక్తిలో) ముమ్మాటికీ వల్లకాదు.

సుధ

మీరిప్పుడు కలకత్తా వెళుతున్నారు. అబ్బాయి కూడా ఎందుకూ?

జగన్నాథం

పిల్లవాణ్ణిగురించిన అన్ని హక్కులూ, అన్ని బాధ్యతలూ కోర్టు నాకు అప్పగించింది. అది నేను చూచుకోవలసిన విషయం.

సుధ

నాలుగేళ్ళ బిడ్డమీదంత నిర్దయ వహించకూడదు.

జగన్నాథం

నువ్వు రేపు సాయంత్రంలోగా అబ్బాయిని మా అమ్మకు అప్పగించడం మంచిది.

సుధ

అలాగ వప్పగించకుంటే?

జగన్నాథం

(కళ్ళు జేవురించి) ఏమిటీ! వప్పగించవూ?

సుధ

వప్పగించడానికి వీలులేదు.

జగన్నాథం

ఎందుచేత వీలులేదు?

సుధ

కుఱ్ఱాడికి ఒంట్లో బాగులేదు డాక్టర్లు కదలడానికి వల్లకాదన్నారు.

జగన్నాథం

శ్రీహరీ......ఆమాట వస్తూనే ఎందుకు తెలియజేశావు కావు?

సుధ

ఇప్పుడు కాస్త నయంగా ఉంది.

జగన్నాథం

అబ్బాయి వొంట్లో ఏమాత్రం దీనిగావున్నా వెంటనే నాకు తెలియజెయ్యవలసిన పూచీ నీమీదలేదూ?

అసలు - జబ్బేమిటి?

సుధ

డిఫ్తీరియా......

జగన్నాథం

అమ్మో! డిఫ్తీరియాయే!

సుధ

డాక్టర్లు ప్రమాదం గడిచిపోయింది మరి భయం లేదని నమ్మకంగా చెప్పేరు. లేకుంటే అబ్బాయిని విడిచిపెట్టి ఇలాగ రావలసినదాన్నే!

జగన్నాథం

ఎన్నాళ్ళలో వాణ్ణికదపడానికి వీలుగా ఉంటుందన్నారు డాక్టర్లు.

సుధ

నాకు తెలీదు. పదిపదిహేను దినాల్లో నయంగా ఉండవచ్చు.

జగన్నాథం

సరే, పదిపదిహేను రోజుల్లో మా అమ్మకు అబ్బాయిని అప్పగించు. మా అమ్మవాణ్ణి కాకినాడ తీసుకుపోయి మందిప్పిస్తుంది.

సుధ

నేను అప్పగించను.

జగన్నాథం

అప్పగించవూ? అప్పగించవూ? అప్పగించకుంటే బలవంతంగా కుఱ్ఱవాణ్ణి స్వాధీనం చేసుకుంటాను. తెలుసునా?

సుధ

ఎక్కడనుంచి స్వాధీనంచేసుకుంటారు?

జగన్నాథం

అయితే వాణ్ణి దాచేస్తానంటావేమిటి? నువ్వు ఎక్కడదాచినా వాణ్ణి తెలుసుకోవడం నాకు అంత కష్టమైనపని కాదు.

సుధ

సరే. చూదాం.

జగన్నాథం

సుధా! మహా జోరుగా మాటాడుతున్నావు. ప్రమాదం సుమా జాగ్రత.

సుధ

జరిగినదానికన్నా ప్రమాదం జరగదు లెండి.

జగన్నాథం

అబ్బాయినే, నువ్వు దాచినట్టయితే పద్ధతిప్రకారం ఒక్క క్షణంలో నిన్ను జైలుకి పంపిస్తాను.

సుధ

తల్లినీ పిల్లనీ ఎడబాపులుచేసిన పద్ధతి జైలేకాదు ఉరికూడా తీయిస్తుంది.

జగన్నాథం

ఆలోచించి మాటాడు.

సుధ

ఆలోచనా... చెబుతున్నాను వినండి. అబ్బాయి ఒక్కడికోసం నేను జీవించి ఉన్నాను. నాకీ ప్రపంచంలో వాడికి మించి ప్రేమింప దగ్గదిలేదు. ఇహ జైలా? జైలంటా లక్ష్య పెడతాను? వాణ్ణి దాచినందుకు జైల్లో నన్ను పెడతారనుకోండి. శిక్షాకాలం పూర్తిగా చేసుకొని వస్తూనే నేను చేసేదేమిటో మీకు తెలుసునా? మళ్ళా అబ్బాయిని దొంగిలించడమే. నామాట నమ్మండి. వాడు నాప్రాణం. వాణ్ణి విడిచిపెట్టి ఉండలేను. నన్నూ వాణ్ణీ ఎడబాపులు చెయ్యకండి.

(తృటినిశ్శబ్దం)

జగన్నాథం

ఒకప్పుడు నువ్వు కోరినట్లూ అబ్బాయిని నీతో విడిచి పెడతాననుకో సరదాగా వాడితో వినోదించడానికి, నీకు క్షణంకూడా తీరుబాటులేదే...

సుధ

ఇంకనా నాటకాలభోగట్టాలోకి దిగుతూన్నట్టుంది. మీరు సాధ్యమైనంతవరకూ రంగస్థలం విడిచిపెట్టడానికే ప్రయత్నిస్తున్నాను. కాని విడిచిపెట్టలేననుకుంటాను. ఇప్పుడా ప్రసంగం యెందుకు లెండి.

జగన్నాథం

నువ్వే నాటకాలు విడిచిపెట్టి వుంటేనా?

సుధ

నేను రంగస్థలం యెక్కడానికి కారణం మీకు తెలీదూ?

జగన్నాథం

తెలియకేం? ఈస్టేజిఫీవర్ మలేరియా జ్వరం లాటిది. ఒకసారి వచ్చిందంటే జీవిత మధ్యంలో మరి విడిచి పెట్టదు. ఉండీ ఉండీ వస్తూనే వుంటుంది. నీలాటి వాళ్లు దాన్ని ఒదులుకోలేరు. పత్రికల్లో ఫోటోలు—పెద్ద అక్షరాల్లో పేర్లూ—ప్రేక్షకులలో వన్సుమోర్లూ—పొగడ్తలూ, మీకు మరింత పెంపరేచరుఎక్కిస్తాయి.

సుధ

ఎంత నిష్ఠూర్యంగా మాటాడుతున్నారండీ. ఇంతకు ముందు ఎప్పుడైనా?

జగన్నాథం

నీలో ఇంతకు ముందుగల స్త్రీసహజమైన మెత్తదనం రంగస్థలానికెక్కేక మోటు దేరిపోయింది. నువ్వు స్టేజి ఎక్కకపూర్వం స్టేజి ఎక్కిన ప్రతీఆడదీ నీతిమంతురాలని అభిప్రాయ పడేవాణ్ణి-తీరా నువ్వు రంగు పులుము

కున్నాక నీతోపాటు అందరిమీదా నాకా అభిప్రాయం తొలగిపోయింది.

సుధ

ఏమిటీ!......

జగన్నాథం

నిజంచెబుతున్నాను.

సుధ

నాకు ఆశ్చర్యంగా ఉంది.

జగన్నాథం

ఔను. నాకూ ఆశ్చర్యంగానే వుంటుంది. నిన్ను గురించి ప్రస్తుతం నాకుగల అభిప్రాయం అబద్ధమైనప్పుడు నిన్నుఎంతదీనిగా ప్రేమించేనో—ఏవిధంగా నిన్ను ఆనందింపజేసేవాణ్ణో—ఎంత అమాయకత వహించానో నీపట్ల నీకు తెలీదూ—నిన్నుతలలో మల్లెపువ్వులాగ చూచుకుంటూన్న నన్నే మోసగించి—అతినీచంగా—ప్రవర్తించాకఖీ—(తృటి ఊరుకొని) అలాగు ప్రవర్తించలేదని ఇప్పుడైనా ఋజువుచెయ్యి? ......నీ నీతిని గురించి నీకే అనుమానంకలిగి ఆ వేళ కోర్టులో మూగిదానిలాగ—మట్టిబొమ్మలాగ నిలబడి పోయినావు—నీకేమైనా సిగ్గూ అభిమానమూ వుందీ?

సుధ

ఔను—మీరు నన్నువిడిచిపెడితే కోర్టులో అంగీకరించాను.—

జగన్నాథం

తప్పు ఒప్పుకున్నట్టే కదూ? (పచారుచేస్తాడు.)

సుధ

అబ్బాయి...

జగన్నాథం

(వాక్యం పూర్తికాకుండా ఆమెవంకతిరిగి నిలబడి) నువ్వు అబ్బాయిని మా అమ్మకు అప్పగించు—(పచారుచేస్తాడు.)

సుధ

మీ అమ్మకు వాడెందుకండీ...

జగన్నాథం

నాకు వేళవుతూంది. ఈ పదిహేను రోజుల్లోగ వాణ్ణి మా అమ్మదగ్గిరకు పంపు.

సుధ

పోనీ మీరు కలకత్తానుంచి తిరిగివచ్చేవరకైనా అబ్బాయిని నా దగ్గర ఉండనివ్వరూ?

జగన్నాథం

వల్లకాదు.........ఎందుకు వల్ల కాదన్నానో నీకూ తెలుసు.

సుధ

చెప్పండి, చెప్పండి అదేదో వింటాను.

జగన్నాథం

పిల్లవాణ్ణి నీ సంరక్షణలో ఉంచడానికితగ్గ యోగ్యత నీకు లేకపోవడం చేతా—నా భగ్నజీవితానికి ప్రతిఫలంగా మిగిలిన ఆ ఒక్కణ్ణీ బాగుచేసుకోవలసిన బాధ్యత నా మీద ఉండడం చేతా—నా ప్రాణం నా ఆనందం—నా సమస్తమూ వాడే కావడం చేతా...

సుధ

నాకో? నా ఆనందజ్యోతికూడా వాడే—వాడికోసమే నేను......

జగన్నాథం

నీ అంతట నువ్వేకోరి ఒక్కొక్క మెట్టూ దిగి మాకు దూరమై పోయినావు. నిన్ను నాటకాల్లో వేషాలు వెయ్యవద్దని యెంత బతిమాలేవాణ్ణో...

సుధ

నేనెందుకు రంగస్థలాలెక్కేనో మీకు తెలీదూ? ఆ రోజుల్లో మన సంసారం గడవడానికి ఇంకో ఆధారం యేముందో చెప్పండి? మీ యావదాస్తీ మీ

తల్లిగారి పేరవుంది. ఆమెకు మనమీాదకోపం—ఎందుకు ? కాలేజీలో ఇంటరు చదువుతూన్న నన్ను పదహారేండ్ల వయస్సుగలదాన్ని ఆంగ్లసాంప్రదాయము ననుసరించి వివాహం చేసుకోవడమే ఆమె కోపకారణం. అంతే కాకుండా ఏజాతిదాన్నో నన్నెత్తుకొచ్చారని కూడా ఆమెకు క్రొత్తలో అనుమానం—అందుచేత కానీ యివ్వకుండా మనలను వేరు పెట్టేశారు. పాపం మీారు బి. ఏ. పేసై ఉద్యోగ తృష్ణితో ఇక్కడనుంచి అక్కడకీ అక్కడనుంచి ఇక్కడకీ ఉన్న డబ్బు ఖర్చుపెట్టి తిరుగుతూ వుండేవారు—మీాకు ఉద్యోగంలేదు—వేరింటి కాపరం—కాసుకు గతిలేదు. అలాటి పరిస్థితిల్లో ఏం చెయ్యను ?

జగన్నాధం

అదేకాదు నువ్వు వేషాలు వెయ్యడానికి కాలేజీలో నువ్వు చదువుతూవున్నప్పుడు కూడానీకీ అలవాటుంది. ఈ అలవాటయాక ఎక్కడికీ తిరక్కుండా, ఇంట్లోవంటా పెంటాచూచుకొని వుండడం చాలాకష్టంకాదూ ? స్టేజి ఎక్కేక తెనుగుజీవితంమీాద నీకు అసూయతకలిగింది— పాశ్చాత్యజీవితంమీాద నీకు తొలినుంచీ సరదా—ఉన్నంతలో భర్తనీ బిడ్డనీ చూచుకొని కాలక్షేపం చెయ్యడం చిరాకుగాతోచి బాహాటంగా రంగస్థలాని కురికేవు. నేను చెప్పినట్టు కొంతకాలం నువ్వు రంగస్థలానికి వెళ్ళకుండావుంటే మాఅమ్మ మనల్ని కనికరించి వుండును.

సుధ

అప్పటికే మనకి అప్పులు ఎక్కువై పోయినాయి. అవితీరేమార్గం కనబడలేదు. ఇంక పిల్లవాని భావిస్థితిని గూర్చినసమస్యమన్ని ఎదుర్కుంది- తెచ్చినడబ్బునేనేమేనా దుర్వినియోగం చేసేదాన్నా ? చెప్పండి ? మిమ్మల్నీ. అబ్బాయి నీసంసారం సంరక్షించుకోవడంకన్న అప్పుడు కాదు. ఇప్పటికికుడా చెబుతున్నాను. ఇంకోపనినాకేమి ఉంది ? పై కారణాలచేత నేను రంగస్థలం యెక్కేను.

జగన్నాధం

నీ అభిప్రాయం యెంతమంచిదికానీ, నాకు అయిష్టంగానున్న స్టేజెక్కేవు—తొందరపడకు, రమణయ్య పంతులు తప్పకుండా ఉద్యోగం వేయిస్తానని వాగ్దానం చేశాడు, నాలుగురోజులు ఓపికపట్టమని ఎన్నివిధాల చెప్పాను.

సుధ

మరీమరీ అప్పట్లో దిగిపోతూవుంటే ఏంచెయ్యమన్నారు.

జగన్నాథం

అప్పుడు నేను చెప్పినట్టూవింటే—ఇప్పుడు నాకా ఉద్యోగం అయింది తెలుసునా

సుధ

ఏమిటీ... ...ఆ ఉద్యోగమే !

జగన్నాథం

ఔను.

సుధ

(ఆనందంతో) నిజంగా ...మనం ...ఎంత అదృష్టవంతులమండీ—

జగన్నాథం

అంతా తెగిపోయినతరవాత ఇంకా మన అదృష్టమంటా వేమిటి ?

సుధ

అయితే నాటకాలు సంపూర్ణంగా విడిచిపెట్టి అబ్బాయితో మళ్లామీాదగ్గిరికి వచ్చేసాను. మనం హాయిగా... ...

జగన్నాథం

నిన్ను విడిచిపెట్టడానికి రంగస్థలం కారణంకాదని నువ్వు మరిచిపోకూడదు.

సుధ

అయితే ఇంకా మీారాకథ నమ్ముతున్నారూ ?

జగన్నాథం

నమ్మకపోవడానికి ఒక్కకారణంకుడా కనిపించనప్పుడు నమ్మకపోవడం యెలాగ ? నాడు కోర్టులో నాప్లీడర్లు—దీనికేంచెప్తావు—దానికేమంటావని నిన్ను తర్కించి అడిగినప్పుడు నువ్వు ఏమైనా చెప్పగలిగావా ?